

శిశుగృహను సందర్శించిన ఐసిడిఎస్ పీడీ

ప్రజాశక్తి-కంటోన్మెంట్

స్త్రీ,శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో స్థానిక కెఎల్ పురంలో నిర్వహిస్తున్న శిశు గృహను, ఆ శాఖ సాధికారత అధికారిణి టి.విమలారాణి గురువారం సందర్శించారు. అక్కడి పరిసరాలను, పరిశుభ్రతను, ఆహార పట్టికను, పాల డబ్బాలను పరిశీలించారు. రికార్డులను, రిజిస్టర్లను తనిఖీ చేశారు. పిల్లల ఆరోగ్యం, వ్యాధి నిరోధకత కార్యక్రమం, వారికి ఇస్తున్న ఆహారం, మెనూ తదితర అంశాలపై ఆరా తీశారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, సిబ్బంది వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని, పిల్లల ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని సిబ్బందిని ఆదేశించారు. శిశు గృహ మేనేజర్ జి.త్రివేణి, సోషల్ వర్కర్ ఆర్. సత్యవేణి, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జెవివి రాష్ట్ర మహాసభలను

విజయవంతం చేయండి

- విద్యారంగంలో నూతనత్వం, సైన్స్ దుర్వినియోగంపై విస్తృత చర్చ జరగాలి
- పిడిఎఫ్ పూర్వ ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రమణ్యం పిలుపు

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న పిడిఎఫ్ పూర్వ ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రమణ్యం

ప్రజాశక్తి - విజయనగరం ప్రతినిధి

సెప్టెంబర్ 13, 14వ తేదీల్లో విజయనగరంలో జరగనున్న జన విజ్ఞాన వేదిక 18వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని విద్యారంగ నిపుణులు, పూర్వ ఎమ్మెల్సీ విఠపు బాలసుబ్రమణ్యం పిలుపునిచ్చారు. శాస్త్రీయ దృక్పథంతో సమాజం అభివృద్ధి కోసం జెవివి 40ఏళ్లగా కృషి చేస్తోందని తెలిపారు. మహాసభల నేపథ్యంలో స్థానిక గురజాడ అప్పారావు నివాసంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మహాసభల గోడపత్రికను జెవివి నాయకులతో కలసి బాలసుబ్రమణ్యం ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సమాజాభివృద్ధికి జెవివి చేస్తున్న కృషిలో విద్యావంతులు, అభ్యుదయ వాదులు, ఉపాధ్యాయులు, కళాకారులు, వైద్యులు, సైంటిస్టులు వంటి ఎందరో భాగస్వామ్య మయ్యారని వివరించారు. మహాసభలకు సుమారు 400మంది ప్రతినిధులు, ప్రముఖులు హాజరవుతారని తెలిపారు.

ఈ మహాసభల్లో ముఖ్యంగా కుహనా సంస్కృతికి, అశాస్త్రీయ ధోరణులకు ఆలవాలంగా మారిన విద్యారంగంలో నూతనత్వం, నూతన ప్రజాస్వామిక దృక్పథం ఎలా ఉండాలి? పేదలు పిల్లల చదువును ఎలా చూడాలి? అన్న అంశంపై లోతైన చర్చ చేస్తామని తెలిపారు. ఆరోగ్య వ్యవస్థలో సైన్స్‌ను దుర్వినియోగం, దోపిడీ, అక్రమ విధానాలపై చర్చించి, ప్రత్యామ్నాయ ఆరోగ్య విధానాన్ని రూపొందిస్తామన్నారు. పర్యావరణ విధ్వంసం రోజురోజుకూ పెరిగిపోతున్న నేపథ్యంలో మానవాళి మనుగడక సవాలుగా మారుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. పర్యావరణం సంక్షోభం భవిష్యత్తులో ఏ విధంగా పరిణమించనుంది? దీన్ని ఏ విధంగా ఎదుర్కోవాలి? పాటించాల్సిన జాగ్రత్తలు ఏమిటి? అనే విషయాలపై కూడా చర్చజరపుతామని తెలిపారు. ఎంత అభివృద్ధి సాధించినా ఆధునిక దృక్పథం లేకపోతే దేశంలో మళ్లీ వెనక్కిపోయే పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. ఈనేపథ్యంలో ఉమ్మడి మానవత్వ విలువలు, సంస్కృతి కోసం కొత్త కొత్త అధ్యయనాల ప్రాధాన్యత, ప్రపంచ ఒక్కటిగా మారుతున్న పరిస్థితుల్లో వీటన్నింటికీ మానవుడే ప్రపంచానికి కేంద్ర బిందువు అని తెలియజేయడం, అతని చేతిలోనే ప్రపంచ ఉంది అని గుర్తించే విధంగా ఆలోచించడం వంటి వాటిపై విస్తృతంగా చర్చించి, ప్రచారానికి పెడతామన్నారు. స్వాతంత్ర్యోదమ్యంలో మరీ ముఖ్యంగా ఆంధ్రదేశంలో ఒక గొప్ప, పునర్జీవ ఉద్యమానికి, సంఘ సంస్కరణలకు, శాస్త్రీయ దృక్పథానికి పెద్ద పీట వేసిన వారసత్వం ఉందన్నారు. ప్రభుత్వం వాటిని ప్రోత్సహించే విధంగా చేయాల్సిన అవసరం ఉందన్నారు. లేదంటే పాలకులు ఎన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేసినా, ఎన్ని విజన్లు, ఎన్ని మిషన్లు పెట్టినా ఫలితం ఉండదని వివరించారు.

గురజాడను గుర్తించకపోవడం బాధాకరం

దేశమును ప్రేమించమన్న గేయం అప్రకటితంగా జాతీయ గేయంగా చలామని కావాలని కోరుకుంటున్నామని బాలసుబ్రమణ్యం తెలిపారు. తెలుగు నాట ఇటువంటి ధార్శనికుడికి గుర్తింపు లేకపోవడం, ఆయన చూపిన ఆధునిక దృక్పథాన్ని ప్రచారంలో పెట్టకపోవడం బాధాకరమన్నారు. గురజాడ ఆధునిక దృక్పథాన్ని ప్రభుత్వం జీర్ణం చేసుకునే స్థితిలో లేకపోవడమే ఇందుకు కారణమని విమర్శించారు. మరోవైపు సాయిబాబా జన్మదినోత్సవం అధికారికంగా నిర్వహించుకోవడం, గురజాడ పురస్కారాలను ప్రవచన కర్తలకు ఇచ్చే దశలోకి సమాజాన్ని పాలకులే నెడుతున్నారని విమర్శించారు. గురజాడ ఆశయాలవైపు నేటికీ ప్రభుత్వం పయనించనందుకు సిగ్గుపడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఇందుకు గురజాడకు చేతులెత్తి క్షమాపన కోరుతున్నామని అన్నారు. సమావేశంలో జెవివి జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఎంవిఎన్ వెంకటరావు, రమణప్రభాత్, గౌరవాధ్యక్షులు కె.శివానంద్, రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.రాజగోపాల్, రాష్ట్ర నాయకులు జి.మురళీధొర, జిల్లా ఉపాధ్యక్షులు చీకటి దివాకర్, సంయుక్త కార్యదర్శి కె.మురళీబాబు, సమతా రాష్ట్ర కన్వీనర్ జి.నిర్మల తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఎస్‌కె వద్ద యూరియా కోసం ఆందోళన చేస్తున్న రైతులు

యూరియా కోసం రైతుల ఆందోళన

ప్రజాశక్తి-రామభద్రపురం

మండలంలోని సోంపురం గ్రామంలో గురువారం యూరియా కోసం రైతులు పెద్దఎత్తున ఆందోళన చేపట్టారు. సచివాలయ పరిధిలో సోంపురం, ఇట్లమామిడిపల్లి, చింతలవలస, మర్రివలస గ్రామాలు ఉన్నాయి. ఈ గ్రామాల రైతులు ఒక్కసారిగా యూరియా కోసం సోంపురం రైతు సేవా కేంద్రానికి గురువారం తరలివచ్చారు. ఆర్ఎస్‌కె వద్ద యూరియా పంపిణీకి సరైన ఏర్పాట్లు చేయకపోవడం, రైతులు భారీగా తరలిరావడంతో తోపులాట చోటుచేసుకుంది. దీంతో రైతులు ఆందోళనకు దిగారు. గత కొన్ని రోజులుగా మండలంలో యూరియా కొరతతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మండలంలో ఎక్కువ విస్తీర్ణంలో మొక్కజొన్న, ఇతర పంటలు సాగుచేయడంతో ఏటా ఈ సీజన్లో ఎరువుల కోసం రైతులు నానా తంటాలు పడుతున్నారు. పిఎసిఎస్‌ల ద్వారా యూరియా సరఫరా చేస్తున్నా, డిమాండ్ ఎక్కువగా ఉండటంతో అధికారులు చేతులెత్తేస్తున్నారు. ఈ పరిస్థితిలో మండల వ్యవసాయాధికారి ఎ.శివ అక్కడికి చేరుకొని రైతులను శాంతింపజేశారు. యూరియా కోసం వచ్చిన రైతులకు స్లిప్పులు ఇచ్చి వరుస లైనులో యూరియా సరఫరా చేశారు. ఏదేమైనా మండలంలో యూరియా కొరత ఎక్కువగా ఉండటంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీనిపై అధికారులు దృష్టిసారించాలని రైతులు కోరుతున్నారు.

ధర్నా చేస్తున్న పట్టణ పౌర సంక్షేమ సంఘం నాయకులు, రైతులు

రైతు బజారును ఖాళీ చేయొద్దు

రైతులకు అండగా పట్టణ పౌర సంక్షేమ సంఘం ధర్నా

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

పాత మహారాజు ఆసుపత్రి వద్ద ఉన్న రైతు బజార్‌ను ఖాళీ చేయించి రైతుల పొట్ట కొట్టొద్దని పట్టణ పౌర సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి రెడ్డి శంకరరావు అన్నారు. రైతు బజారు ఎత్తివేతకు నిరసనగా గురువారం ఆ సంఘం ఆధ్వర్యంలో రైతు బజార్ వద్ద రైతులతో కలిసి ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు బజార్ ను తక్షణమే ఖాళీ చెయ్యాలని మార్కెటింగ్‌శాఖ ఎడి చెప్పడాన్ని ఖండించారు. 1999లో రాష్ట్ర ప్రభుత్వం రైతులకు కేటాయిస్తూ షాప్ లు ఇచ్చారన్నారు. రైతు బజారును ఎత్తివేస్తే 50కుటుంబాలు రోడ్డున పడతాయన్నారు. వినియోగ దారులు ఇబ్బంది పడతారన్నారు. చుట్టూ ఉన్న చిరు వ్యాపారాలు దెబ్బ తింటాయన్నారు. 26ఏళ్లుగా నెలకు రూ.3800 చొప్పున అద్దె కడుతున్నారని తెలిపారు. 1999 నుంచి రాష్ట్ర ప్రభుత్వం రైతు బజార్ నడుపు తున్నదని, మరి ఇంతకాలం ప్రభుత్వ భూమి ఇప్పుడు ప్రయివేట్ భూమి ఎలా అవుతుందరని ప్రశ్నించారు. మరో వైపు అశోక్ గజపతిరాజు ఈ రైతుబజార్ ఖాళీ చేయమంటున్నారని అదికారులు చెప్పడం విడ్డురంగా ఉందని, అయన ఆలా చేస్తారని మేము భావించడం లేదని అన్నారు. దీనిపై పెద్దఎత్తున చర్చ జరుగుతున్న నేపథ్యంలో ఎమ్మెల్యే స్పందించి రైతుబజారును అక్కడే ఉంచాలన్నారు. లేదంటే రైతు బజారు రక్షణ కోసం రైతులుకు అండగా ఉద్యమం తప్ప మరో మార్గం లేదని అన్నారు. వినియోగ దారులు, ప్రజలు మద్దతు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో ఐద్వా జిల్లాకార్యదర్శి పి.రమణమ్మ, సిఐటియు నగర కార్యదర్శి బి.రమణ, బంగారం, రైతులు పాల్గొన్నారు.

స్మార్ట్‌మీటర్ల విధానాన్ని విరమించుకోవాలి

సిపిఎం రౌండ్ టేబుల్ సమావేశంలో తీర్మానం • మద్దతు ప్రకటించిన ప్రజా సంఘాలు

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

రాష్ట్ర ప్రభుత్వం స్మార్ట్ మీటర్ల విధానాన్ని విరమించుకోవాలని సిపిఎం నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశం తీర్మానించింది. గురువారం స్థానిక ఎల్‌బిజి భవనంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు టివి రమణ అధ్యక్షతన గురువారం రౌండ్‌టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి తమ్మినేని సూర్యనారాయణ మాట్లాడుతూ బిజెపి ఒత్తిడితో గత వైసిపి ప్రభుత్వం స్మార్ట్ మీటర్లు పెట్టేందుకు ఆదాని షిరిడీసాయి కంపెనీతో ఒప్పందం చేసుకుందన్నారు. నాడు వామపక్ష ప్రజాసంఘాలు వ్యతిరేకించి స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా పోరాటం చేశాయన్నారు. నాడు ప్రతిపక్షంలో ఉన్న టిడిపి నాయకులు స్మార్ట్‌మీటర్లను బద్ధలు కొట్టాలని లోకేష్ అన్నారని, తాము అధికారంలోకి వస్తే రద్దు చేస్తామని చెప్పి నేడు అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఆ హామీని ఉల్లంఘించారని అన్నారు. విద్యుత్ స్మార్ట్ మీటర్లను ఇంటింటికి బిగించేందుకు నేడు కూటమి ప్రభుత్వం సిద్ధపడిందన్నారు. ఇప్పుడు ఎందుకు స్మార్ట్ మీటర్లు గురించి లోకేష్ మాట్లాడటం లేదని ప్రశ్నించారు. అదాని కంపెనీకి లాభాలు చేకూర్చడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారన్నారు. స్మార్ట్ మీటర్ల వల్ల బిల్లులు విపరీతంగా పెరుగుతున్నాయని, దీన్ని అన్ని రాష్ట్రాలు వ్యతిరేకిస్తున్నాయని తెలిపారు. దక్షిణాది రాష్ట్రాలు ఆ మీటర్లు బిగించబోమని, ఉన్న వాటినే కొనసాగిస్తామని తేల్చి చెప్పాయన్నారు. మన ప్రభుత్వం స్మార్ట్ మీటర్లను బిగించడానికి సిద్ధపడిందన్నారు. ప్రజలపై కోట్ల రూపాయల భారం వేస్తున్న స్మార్ట్ మీటర్లను వెనక్కితీసుకోవాలని పాతమీటర్లను కొనసాగించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. కొన్ని చోట్ల స్మార్టుటర్లు పెట్టకపోతే కనక్షన్ కట్ చేస్తామని, బిల్లులు పెంచుతామని బెదిరిస్తున్నారని, ఈ మీటర్లు వేస్తే ముందే డబ్బులు చెల్లించాలని, రీఛార్జి అయిపోగానే పవర్ కట్ అవుతుందని వివరించారు. ఈనేపథ్యంలో విద్యుత్తు భారాలపైనా, స్మార్ట్‌మీటర్లకు వ్యతిరేకంగా ప్రజలను పోరాటాలకు సన్నద్ధం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె.సురేష్, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వి.లక్ష్మి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు జి.శ్రీనివాసరావు, ఐద్వా జిల్లా కార్యదర్శి పి.రమణమ్మ, వి.లక్ష్మి, భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యదర్శి బి.రమణ, మెడికల్ రిప్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు యుఎస్ రవికుమార్, కార్యదర్శి సుధీర్ , డివైఎఫ్ఐ కన్వీనర్ హరీష్, సతీష్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సిహెచ్ వెంకటేష్, నాయకులు రవికుమార్ పాల్గొన్నారు.

రౌండ్‌టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి తమ్మినేని

ఎఎంసి చైర్మన్ల నియామకం

విజయనగరం: జిల్లాలో చీపురుపల్లి, మెరకముడిదాం, పూసపాటిరేగ ఎఎంసి చైర్మన్లను ప్రభుత్వం నియమించింది. చీపురుపల్లి ఎఎంసి చైర్మన్‌గా రేగాన రామారావు, మెరకముడిదాం ఎఎంసి చైర్మన్‌గా తాడ్డి చంద్రశేఖర్, పూసపాటిరేగ ఎఎంసి చైర్‌పర్సన్‌గా గేదెల గాయత్రిని నియమిస్తూ గురువారం రాత్రి ఉత్తర్వులు జారీ చేసింది.

ఎమ్మెల్యేను కలిసిన ఆర్‌పిలు

విజయనగరం కోట : నగరంలోని డ్వాక్రా మహిళా సంఘాల ఆర్‌పిలు గురువారం స్థానిక ఎమ్మెల్యే అదితి విజయలక్ష్మిని కలసి తమను రెగ్యులరైజ్ చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఇప్పటివరకు ఎస్ఎల్ఎఫ్ ఆడిట్ నిర్వహించేవారని, దానికి తమకు ఎటువంటి అభ్యంతరమూ లేదని చెప్పారు. కొత్తగా ఎస్‌హెచ్ నిర్వహించడానికి ఒక్కో గ్రూపు నుంచి రూ.వెయ్యి వసూలు చేస్తుండటంతో భారంగా మారిందని, ఉచితంగా నిర్వహించాలన్నారు.

టోల్‌ప్లాజాలో ఉద్యోగావకాశాలు

విజయనగరంకోట : సీడాప్ – జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో శ్రీ సాయి ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్ కంపెనీ టోల్ ప్లాజాలో పలు ఉద్యోగాలలో పనిచేసేందుకు ఈనెల 19న ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు డిఆర్‌డిఎ ఎపిడి ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు వారి విద్యార్హత సర్టిఫికెట్లు, బయోడేటాతో విజయనగరం డిటిడిసిలో హాజరు కావాలని తెలిపారు. వివరాలకు 8074726936ను సంప్రదించాలని కోరారు.

పిఆర్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం ఎన్నిక

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

విజయనగరం పిఆర్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం ఎన్నిక గురువారం ఆ భవనంలో జరిగింది. ఎన్నికలు జరిగినవి. అధ్యక్షులుగా కెఎస్ శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులుగా విఎ వర్మ, ఎం.హేమలత, అసోసియట్ ప్రెసిడెంట్‌గా కె బి. శ్రీనివాసరావు, కార్యదర్శిగా జి.హరిబాబు, కోశాధికారిగా ఎ.రామమూర్తి, జాయింట్ సెక్రటరీగా పిఎం రవికుమార్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా జిఎస్ఎన్ మూర్తి, విజయరాజ్ ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారిగా ఎన్‌జిఒ సంఘం నాయకులు వై. ఆనంద్ కుమార్, పరిశీలకులుగా కె.రాజ్ కుమార్ వ్యవహరించారు.జిల్లా కౌన్సిలర్లుగా ఎం.కృష్ణ, బి.వనిత, ఎల్‌వి ప్రసాద్, పివి రమణమూర్తి ఎంపికయ్యారు. పంచాయతీ రాజ్ ఉద్యోగులు సమస్యలపై తమ వంతు కృషి చేస్తామని నూతనంగా ఎన్నికైన అధ్యక్ష కార్యదర్శులు తెలిపారు.

ఆర్‌టిసి కాంప్లెక్స్‌లో

పారిశుధ్యాన్ని మెరుగుపరచాలి

కలెక్టర్ బి.ఆర్. అంబేద్కర్

ప్రజాశక్తి-కంటోన్మెంట్/కోటం

ఆర్‌టిసి కాంప్లెక్స్‌లో పారిశుధ్య మెరుగుదలకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ బిఆర్ అంబేద్కర్ అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ జిల్లా కలెక్టర్లతో గురువారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పి4 ఫౌండేషన్, ప్రజా స్పందన, స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర, ఎంఎస్ఎంఇ పార్కులు, ప్రధానమంత్రి ఆదర్శ గ్రామ యోజన తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా మార్గదర్శకాలను జారీచేశారు. ఈ నెల మూడో శనివారం స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ప్లాస్టిక్ రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, కళాశాలలు, పాఠశాల స్థాయిలో అవగాహన కల్పించి ప్లాస్టిక్ ఫ్రీ స్థలాలు కావాలని ఆదేశించారు.

వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. రిజిస్ట్రేషన్ శాఖ, గ్రామ పంచాయతీ, ఆర్‌టిసి, ఉచిత గ్యాస్ పంపిణీ లకు సంబంధించి ఐవిఆర్ఎస్ సర్వేలో వచ్చిన ప్రజాభిప్రాయంపై విచారణ చేపట్టి, చర్యలు తీసుకుని, నివేదిక అందజేయాలని ఆదేశించారు. తొమ్మిది లక్షల మంది పాల్గొనేలా స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. సమావేశంలో సిపిఒ పి.బాలాజీ , జిల్లా సప్లై అధికారి పి.శాంతి, డిపిఒ మల్లికార్జునరావు, డిఎంహెచ్ఒ ఎస్.జీవనరాణి, డిపిటిఒ జి.వరలక్ష్మి , జిల్లా రిజిస్ట్రార్ కుమారి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ బిఆర్ అంబేద్కర్

ధర్నానుద్దేశించి మాట్లాడుతున్న యూనియన్ రాష్ట్ర కార్యదర్శి వి.తులసీరాం

అద్దె బస్సు డ్రైవర్లకు

కనీస వేతనం 26 వేలు ఇవ్వాలి

యూనియన్ రాష్ట్ర కార్యదర్శి వి.తులసీరాం

ప్రజాశక్తి - విజయనగరంకోటం

అద్దె బస్సు డ్రైవర్లకు కనీస వేతనం రూ. 26వేలు ఇవ్వాలని, 2019 సెప్టంబర్ నుంచి అద్దె బస్సు డ్రైవర్ల వేతన ఒప్పందం పెండింగ్‌లో ఉందని ఆర్‌టిసి అధికారులు, అద్దె బస్సు యాజమానులు పట్టించుకోక పోవటం దుర్మార్గమని యూనియన్ రాష్ట్ర కార్యదర్శి వి.తులసీరాం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రస్తుత వేతనాలతో బతకడం ఎలా సాధ్యమని ప్రశ్నించారు. అందుకే జూలై 21 నుంచి విధులకు హాజరు కాలేమని, ప్రయాణికులకు కలిగే అసౌకర్యానికి అధికారులే బాధ్యత వహించాలని చెప్పారు. గురువారం ఆర్‌టిసి కాంప్లెక్స్ గ్యారేజ్ వద్ద ఎపిపితో కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జరిగిన నిరసన కార్యక్రమం లో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఎస్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వి. రాములు మద్దతు ప్రకటించారు. వారు మాట్లాడుతూ 2017లో అద్దె బస్సు యాజమాన్యంతో చేసుకున్న ఒప్పందం 2019 అక్టోబర్ 30తో ముగిసిందన్నారు. నాటి నుండి నేటి వరకు నూతన వేతన ఒప్పందం చేయాలని కోరుతూ విజ్ఞాపన పత్రాలు ఇస్తున్నామన్నారు. రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా విధులు నిర్వహిస్తున్న అద్దె బస్ డ్రైవర్లకు మాత్రం నెలకు రూ.10 నుంచి 15 వేలకు మించి వేతనం రావటం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. పైగా పని భారం, ఒత్తిడి పెరుగుతున్నాయన్నారు. ఉద్యోగ భద్రత లేదని, ఈఎస్ఐ, పిఎఫ్, గ్రాట్యూటీ వంటి చట్టబద్ధమైన హక్కులు అమలు కావడం లేదని, వయసు పై పడిన తర్వాత ఏమీ చేయలేని ఒక నిస్సహాయ స్థితిలోకి నెట్ట వేయబడుతున్నారని చెప్పారు. యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు జెఎస్ఎన్ రాజు, జి. సురేష్ మాట్లాడుతూ లేబర్ అధికారి వద్ద చర్చలు జరిగి నెల రోజులు పూర్తయినా అద్దె బస్ యజమానులు చర్చలకు ముందుకు రావటం లేదని చెప్పారు. తమ డిమాండ్లపై స్పందించకుంటే ఈ నెల 21 నుంచి విధులకు హాజరు కాబోమని ప్రకటించారు. నిరసన కార్యక్రమంలో డిపో అధ్యక్ష, కార్యదర్శులు వాసు, మధు, కోశాధికారి కోటి, ఎస్‌డబ్ల్యూఎఫ్ డిపో కార్యదర్శి చంద్రయ్య, డ్రైవర్లు పాల్గొన్నారు.

వాలీబాల్ విజేతగా జిల్లా జట్టు

ప్రజాశక్తి - విజయనగరం టౌన్

ఈ నెల 15,17 తేదీల్లో శ్రీశైలంలో జరిగిన ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ కార్పొరేషన్ ఇంటర్ సర్కిల్ వాలీబాల్ టోర్నమెంట్‌లో విజయనగరం ఆపరేషన్ సర్కిల్, ఎపిఈపిడిసిఎల్ ప్రథమ, ద్వితీయ స్థానాలు, రాజమండ్రి ఆపరేషన్ సర్కిల్ తృతీయ స్థానం సాధించాయి. విజేతలుగా నిలిచిన జట్టును విద్యుత్ శాఖ సూపరెండెంట్ ఇంజినీర్ మువ్వల లక్ష్మణరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి త్రినాధరావులు అభినందించారు.

విజేతగా నిలిచిన జిల్లా విద్యుత్తు ఉద్యోగుల జట్టు

ప్రతి గ్రామంలోనూ..

విశాఖ డెయిరీ ఉత్పత్తుల విక్రయాలు

పాడి రైతుల ఆత్మీయ సమావేశంలో చైర్మన్ ఆనంద్ కుమార్

ప్రజాశక్తి-రామభద్రపురం

విశాఖ డెయిరీ పాల ఉత్పత్తులు గ్రామీణ ప్రాంతాల్లో విరివిగా అమ్మకాలు జరిగేలా పాల సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు, గ్రూప్ లీడర్లు, కమీషన్ ఏజెంట్లు సహకరించాలని విశాఖ డెయిరీ చైర్మన్ ఆడారి ఆనంద్‌కుమార్ కోరారు. గురువారం రామభద్రపురంలోని ఒక ప్రయివేట్ వివాహ వేదికలో ఆరు బల్క్‌కూలర్ల పరిధిలో ఉన్న 8 మండలాల పాల సంఘాల ప్రతినిధులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాఖ డెయిరీ నిత్యం పాడి రైతుల శ్రేయస్సు కోసం కృషి చేస్తుందని, రైతులు కూడా సహకరించి వెన్నుదన్నుగా నిలవాలని కోరారు. ప్రస్తుత పరిస్థితుల్లో పాల సేకరణ కన్నా అమ్మకాలు తగ్గుముఖం పట్టాయని చెప్పారు. పాల ఉత్పత్తులు అమ్మకాలు పెరిగేలా అందరం కలిసికట్టుగా కృషి చేయాలని కోరారు. సుమారు 750 గ్రామాల్లో సేకరణ కేంద్రాలు ఉన్నప్పటికీ కేవలం 240 కేంద్రాల్లో పాల ఉత్పత్తులు అమ్మకాలు చేస్తున్నారని తెలిపారు. అత్యంత నాణ్యతా ప్రమాణాలతో సేకరిస్తున్న పాలతో తయారయ్యే వివిధ రకాల ఉత్పత్తులను అన్ని గ్రామాల్లో వివాహాలు, శుభ కార్యాలయాలకు, హోటళ్లకు, షాపులకు విక్రయించేలా కృషి చేయాలన్నారు. ఇప్పటికే ఉన్న ఉత్పత్తులతోపాటు అదనంగా మరో 20 రకాలకు ఉత్పత్తులను మరో నెల రోజుల్లో ప్రవేశ పెట్టనున్నట్లు చెప్పారు. అనంతరం అత్యధిక పాలు సేకరించే వివిధ సంఘాల సిబ్బందికి, ఇటీవల నూతనంగా ఎన్నికైన కొన్ని సంఘాల అధ్యక్షులకు సన్మానాలు చేశారు. డెయిరీ బీమా పథకంలో చేరి పాడి పశువులు కోల్పోయిన వారికి బీమా పరిష్కార చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డెయిరీ సిఒఒ ప్రసాదరావు, డైరెక్టర్లు కోళ్ల కాటమయ్య, సన్యాసినాయుడు, యూనిట్ మేనేజర్ రామచంద్రరావు, సూపర్‌వైజర్లు, మార్కెటింగ్ సిబ్బంది

సమావేశంలో మాట్లాడుతున్న విశాఖ డెయిరీ చైర్మన్ ఆనంద్‌కుమార్

ఇదే స్ఫూర్తిని కొనసాగించాలి

పోలీసు అధికారులు, సిబ్బందితో ఎస్‌పి వకుల్ జిందాల్

ప్రజాశక్తి-కంటోన్మెంట్

గతేడాది కాలంలో జిల్లా పోలీసులు చాలా కష్టపడి, అంకిత భావంతో విధులు నిర్వహించి జిల్లా ప్రతిష్ఠను ఇనుమడింపజేశారని, ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని ఎస్‌పి వకుల్ జిందాల్ కోరారు. ఎస్‌పిగా బాధ్యతలు స్వీకరించి ఏడాది పూర్తయిన సందర్భంగా పోలీసు అధికారులు, సిబ్బంది.. వకుల్ జిందాల్‌ను జిల్లా పోలీసు కార్యాలయంలో గురువారం మర్యాద పూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛాలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ జిల్లా పోలీసుశాఖలో పనిచేస్తున్న అధికారులు, సిబ్బంది సమిష్టిగా, సమర్థవంతంగా పని చేయడం వల్ల రాష్ట్రంలోనే ఇతర జిల్లాలకు ఆదర్శంగా నిలిచామన్నారు. ఇటీవల ఐవిఆర్ కాల్స్‌తో రాష్ట్ర వ్యాప్తంగా పోలీసుల పనితీరు గురించి సర్వే చేయగా మహిళలకు భద్రత కల్పించడంలో, గంజాయి నియంత్రణలో విజయనగరం జిల్లా ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. కింది స్థాయి అధికారులు, సిబ్బంది అందించిన చక్కని పనితీరు కారణంగానే ఇది సాధ్యమైందన్నారు. కార్యక్రమంలో ఎఎస్‌పి పి.సౌమ్యలత, ఎఎస్‌పి (ఎఆర్) జి.నాగేశ్వర రావు, డిఎస్‌పిలు ఎం.శ్రీనివాసరావు, జి.భవ్యరెడ్డి, రాఘవులు, ఆర్.గోవిందరావు, ఎం.వీరకుమార్, వై.రవీంద్రా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



ఎస్‌పి వకుల్ జిందాల్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న పోలీసు అధికారులు

బాధితులకు ఎమ్మెల్సీ పరామర్శ

ప్రజాశక్తి - నెల్లిమర్ల

మొయిద నారాయణపట్నం పొలం గట్టు వివాదంలో ఇటీవల జనసేన నాయకుడి చేతిలో తీవ్రంగా గాయపడిన వైసిపి సీనియర్ నాయకుడు, వార్డు మెంబర్ సామంతుల రమణ, చనమళ్ల గౌతమ్‌ను ఎమ్మెల్సీ డాక్టర్ పెనుమత్స సురేష్‌బాబు గురువారం పరామర్శించారు. బాధితులతో మాట్లాడి ఘటనపై ఆరా తీశారు. వైసిపి తరుపున బాధిత వర్గానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. మొయిదలో కొట్లాట సంస్కృతి ఎన్నడూ లేదని, ఏదైనా సమస్య వస్తే శాంతియుత వాతావరణంలో సామరాస్యంగా పరిష్కరించుకోవాలని హితవుపలికారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ వెంట ఆ పార్టీ నాయకులు యడ్ల కృష్ణ, మీసాల అప్పారావు, ధవల లక్ష్మణరావు ఉన్నారు.

గ్రామ సమృద్ధి స్థాపక ప్రణాళికలపై శిక్షణ

ప్రజాశక్తి- రేగిడి

స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో గురువారం గ్రామ సమృద్ధి స్థాపక ప్రణాళికలపై ఎంఎంఎస్ కార్యవర్గం, సిఎల్ఎఫ్‌లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఎపిఎం బాసిన గోవిందరావు మాట్లాడుతూ 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంఘాల బలోపేతానికి రుణాలు అందజేసేందుకు ప్రణాళికలు చేపట్టాలన్నారు. అర్హత గల సంఘాలకు రుణాల అందజేసి, వారి ఆర్థిక అభివృద్ధికి కృషి చేయాలన్నారు. సంఘాల బలోపేతానికి బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పించిన అనంతరం గడువులోగా బ్యాంకులకు తిరిగి కట్టేలా చూడాలన్నారు. సంఘాల నిర్వహణ బాధ్యత ఎంఎంఎస్ ఆధ్వర్యంలో గ్రామస్థాయి సీఎం, సీసీలదేనని అన్నారు.

కాలుష్య నియంత్రణకు మొక్కలు నాటాలి

ప్రజాశక్తి-బొబ్బిలి

కాలుష్య నియంత్రణకు మొక్కలు నాటాలని మున్సిపల్ చైర్మన్ రాంబార్కి శరత్‌బాబు కోరారు. స్థానిక సబ్ ట్రెజరీ కార్యాలయంలో హుదా ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం మొక్కలు నాటారు. పెరుగుతున్న కాలుష్యాన్ని నివారించేందుకు మొక్కలు నాటి సంరక్షించాలని పిలుపునిచ్చారు. పచ్చదనంతోనే కాలుష్యాన్ని నియంత్రించగలమని చెప్పారు. కార్యక్రమంలో ఎస్‌టిఒ పద్మనాభం, హుదా సభ్యులు పాల్గొన్నారు.

టిడిపి నుంచి ఆనందరావు సస్పెన్షన్

ప్రజాశక్తి-విజయనగరం కోట

ఇటీవల విజయనగరం ఎమ్మెల్యే అదితి విజయలక్ష్మి గజపతిరాజు సరిగా పనిచేయడం లేదని, పార్టీ కార్యకర్తలను పట్టించుకోవడం లేదంటూ కొద్దిరోజుల క్రితం కలెక్టరేట్ గ్రీవెన్సులో ఫిర్యాదు చేసిన 28వ డివిజన్‌కు చెందిన టిడిపి తీగల ఆనందరావును పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. ఈమేరకు టిడిపి నగర అధ్యక్షులు ప్రసాదుల లక్ష్మీవరప్రసాద్ ఒక ప్రకటన విడుదల చేశారు. ఆనందరావు పార్టీలో చేరి సంవత్సరం అయ్యిందన్నారు. గత కొద్ది రోజులుగా పార్టీ పెద్దలను విమర్శిస్తూ పార్టీ ప్రతిష్టను దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తున్నందున ఆయనను పార్టీ నుండి సస్పెండ్ చేసినట్లు తెలిపారు.

నేడు బొబ్బిలి రానున్న సుమన్

ప్రజాశక్తి-బొబ్బిలి

మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై యువతకు అవగాహన కల్పించేందుకు శుక్రవారం సినీ నటుడు సుమన్ బొబ్బిలి రానున్నట్లు పట్టణ సిఐ కె.సతీష్‌కుమార్ చెప్పారు. గంజాయి, మాదకద్రవ్యాలతో కలిగే అనర్థాలపై సూర్య రెసిడెన్సీలో నిర్వహించే సదస్సుకు సుమన్‌తోపాటు డిఐజి గోపినాథ్ జెట్టి, ఎస్‌పి వకుల్ జిందాల్, ఎమ్మెల్యే బేబినాయన హాజరవుతారని చెప్పారు. సదస్సును జయప్రదం చేయాలని కోరారు.

బయోమెట్రిక్ తప్పనిసరి

ప్రజాశక్తి-వేపాడ

పాఠశాలల్లో విద్యార్థి మిత్ర కిట్ల పంపిణీకి విద్యార్థుల బయోమెట్రిక్ తప్పనిసరిగా వేయించాలని ఎంఇఒ పి.బాలభాస్కరరావు.. ఉపాధ్యాయులకు సూచించారు. మండలంలోని పెదగుడిపాల, బక్కునాయుడు ప్రాథమిక పాఠశాలలను గురువారం ఆయన సందర్శించారు. పాఠశాల పరిసరాలు, కిచెన్‌గార్డెన్, తరగతి గదులు, సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్లను పరిశీలించారు. విద్యార్థుల విద్యాసామర్థ్యాన్ని పరీక్షించారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు.

పారిశుధ్య కార్మికులతో మాట్లాడుతున్న ఎంపిడిఒ సూర్యనారాయణ

జాకేరులో ఎంపిడిఒ పర్యటన

ప్రజాశక్తి-వేపాడ

మండలంలోని జాకేరు గ్రామంలో గురువారం ఎంపిడిఒ సూర్యనారాయణ పర్యటించారు. అంగన్వాడీ సెంటర్, వెల్నెస్ సెంటర్, సచివాలయాన్ని సందర్శించారు. అక్కడి సిబ్బంది పనితీరుపై సమీక్షించారు. ప్లాస్టిక్ రహితంగా ఉండాలని సూచనలు చేశారు. ఇంటి నుంచి చెత్త సేకరణ గురించి పారిశుధ్య కార్మికులకు అవగాహన కల్పించారు. వెల్నెస్ సెంటర్ సందర్శించి, సిబ్బంది పని తీరును ప్రశంసించారు. జాకేరు గ్రామాన్ని హెల్త్ విలేజ్‌గా అభివృద్ధి చేయాలని సూచించారు.

వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

పూసపాటి ఆనంద గజపతి రాజు 75వ జయంతి సందర్భంగా ఆయన సతీమణి సుధాగజపతి రాజు , కుమార్తె ఊర్మిళ గజపతి ప్రేమ సమాజంలో ఉన్న వయోవృద్ధులకు దుప్పట్లు , రొట్టెలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రేమ సమాజ అధ్యక్షులు పెద్దింటి అప్పారావు, కోశాధికారి బలివాడ అప్పారావు, ఉపాధ్యక్షులు ఎస్ఎన్ఎం రాజు, సంయుక్త కార్యదర్శులు అల్లంకి బసమూర్తి, సిహెచ్ చిన్నయ్య, కార్యవర్గ సభ్యులు కె.వి.ఎస్.ఎన్ రాజు, ఆర్.ఎర్రినాయుడు పాల్గొన్నారు.

క్రీడాకారిణి భవానికి అభినందనల వెల్లువ

తక్షణమే ఇల్లు మంజూరుకు కలెక్టర్ ఆదేశం

వెయిట్ లిఫ్టర్ భవానీని అభినందిస్తున్న కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్, పలువురు అధికారులు

ప్రజాశక్తి-విజయనగరం కోట

ఇటీవల కజకిస్టాన్‌లో జరిగిన జూనియర్ ఆసియన్ ఛాంపియన్‌షిప్ వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో వరుసగా 3 బంగారు పతకాలు సాధించి, జిల్లా కీర్తి పతాకాన్ని ఎగురవేసిన కొండకరకాం గ్రామానికి చెందిన క్రీడాకారిణి రెడ్డి భవానీని జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అభినందించారు. గురువారం తమ క్యాంపు కార్యాలయంలో దుశ్శాలువ, జ్ఞాపికతో సత్కరించారు. జిల్లా క్రీడాప్రాధికార సంస్థ తరపున రూ.25వేల నగదు ప్రోత్సాహకాన్ని చెక్కు రూపంలో అందజేశారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలను సాధించాలని కోరారు. రెడ్డి భవాని నేపథ్యాన్ని, ఆర్థిక పరిస్థితిని కలెక్టర్ తెలుసుకున్నారు. అప్పటికప్పుడు తాహశీల్దార్ కూర్మానాధరావును రప్పించి వెంటనే ఆమెకు ఇంటి పట్టా ఇవ్వాలని ఆదేశించారు. అలాగే హౌసింగ్ పీడీమురళీమోహన్ ను పిలిచి ఇల్లు మంజూరు చేయడమే కాకుండా, నిర్మాణ బాధ్యతను కూడా చూడాలని సూచించారు. కార్యక్రమంలో పలువురు జిల్లా అధికారులతోపాటు, జిల్లా క్రీడాధికారి వెంకటేశ్వరరావు, కోచ్ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే అదితి అభినందనలు

వెయిట్ లిఫ్టర్ భవాని ఎమ్మెల్యే అదితి విజయలక్ష్మి గజపతిరాజును, అశోక్‌గజపతిరాజును కలవగా ఆమెను వారు అభినందించారు. అనంతరం మాట్లాడుతూ భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానాలకు ఎదిగి రాష్ట్రానికి దేశానికి మరింత పేరు ప్రతిష్టలు తేవాలని అన్నారు వెయిట్ లిఫ్టింగ్ సామాగ్రి ఏమి కావాలో చెప్తే సమకూరుస్తామన్నారు. ఈ సందర్భంగా కోచ్ ఆనంద్ మాట్లాడుతూ ఆమె శిక్షణ విషయంలో ప్రభుత్వం సహాయ సహకారాలు అందిస్తున్నప్పటికీ వెయిట్ లిఫ్టర్స్ కు న్యూట్రిషన్ ఫుడ్ కోసం నెలకు రూ.30వేల నుంచి 50 వేల రూపాయలు వరకు ఖర్చవుతుందని అన్నారు. దానిని దాతలు ఎవరైనా సహాయ సహకారాలు అందిస్తే ఇంకా ఉన్నత స్థాయికి చేరుతుందన్నారు. కార్యక్రమంలో కొండకరకాం మాజీ సర్పంచ్ పాండ్రింకి గౌర నాయుడు, మాజీ ఎంపిటిసి రాంబాబు, కోచ్ జి. ఆనంద్, మండల పార్టీ అధ్యక్షులు బొద్దల నర్సింగరావు, కార్యదర్శి గంటా పోలి నాయుడు, పట్టణ అధ్యక్షులు ప్రసాదుల లక్ష్మీ వరప్రసాద్ ఇతర నాయకులు పాల్గొన్నారు.

మాట నిలబెట్టుకుంటున్నాం

మార్క్‌ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు

సుపరిపాలనపై ప్రచారం చేస్తున్న మార్క్‌ఫెడ్ చైర్మన్ బంగార్రాజు, టిడిపి నాయకులు

ప్రజాశక్తి- నెల్లిమర్ల

కూటమి ప్రభుత్వంతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని, ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటున్నామని టిడిపి నియోజకవర్గ ఇంఛార్జి, ఎపి మార్క్‌ఫెడ్ రాష్ట్ర చైర్మన్ కర్రోతు బంగార్రాజు అన్నారు. మండలంలోని గరికిపేట గ్రామంలో మాజీ సర్పంచ్ చింతపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో గురువారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధిని రెండు కళ్లుగా భావించి పనిచేస్తోందన్నారు. అనంతరం గ్రామంలో ఇంటింటికీ తిరిగి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు గురించి వివరించారు. కార్యక్రమంలో రాష్ట్ర పరిశీలకులు సువ్వాడ రవిశేఖర్, అధికార ప్రతినిధి గేదెల రాజారావు, నాయకులు లెంక అప్పలనాయుడు, కాళ్ల రాజశేఖర్, డీలర్ల సంఘం మండల అధ్యక్షులు మహంతి శ్రీనివాసరావు, టిడిపి నాయకులు బెల్లాన ఈశ్వరరావు, బెల్లాన చిన్నప్పడు, బెల్లాన బంగారునాయుడు, బెల్లాన ఆదినారాయణ, తిమనాన ఆదినారాయణ, మహంతి నాగభూషణరావు, మహంతి రాంబాబు, హరికష్ణ, బెల్లాన పైడినాయుడు, బెల్లాన శ్రీను, మహంతి రామునాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం : ఎమ్మెల్యే లలితకుమారి

కొత్తవలస :ఎన్నికల్లో ఇచ్చిన మాట నిలబెట్టుకుంటున్నామని ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి తెలిపారు. సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోని చీపురువలస గ్రామంలో ఎమ్మెల్యే పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. గ్రామస్తుల సమస్యలను అడిగి తెలుగుసుకొని సంబంధిత అధికారులకు పరిష్కరించాలని ఆదేశాలిచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 30 లక్షల రూపాయలతో గ్రామంలో అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. రాబోయే రోజుల్లో గ్రామంలో మరిన్ని అభివృద్ధి పనులు చేసుకుందామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు గొరపల్లి రాము, ఉపాధ్యక్షులు ఎల్లపు సూరిబాబు, బిసి సెల్ రాష్ట్ర అధ్యక్షులు కోళ్ల వెంకట రమణ, అయ్యారక సాధికార కన్వీనర్ బంగారు రమేష్, చింతలపాలెం సర్పంచ్ మాకేన సీతారాం పాత్రుడు, నాయకులు లెంక శ్రీను, బంగారు రామలింగ, కొరుపోలు అప్పారావు, నక్కరాజు చిన్న రాము, తదితరులు పాల్గొన్నారు.

అశోక్‌కు బహుమతిగా పుస్తకాలు అందజేస్తున్న జనసేన నాయకులు అవనాపు విక్రమ్

అశోక్‌కు పలువురు నాయకుల అభినందనలు

ప్రజాశక్తి-విజయనగరం కోట

గోవా రాష్ట్ర గవర్నర్ గా నియమితులైన పూసపాటి అశోక్ గజపతి రాజును గురువారం బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా అశోక్‌తో కాసేపు పలు అంశాలపై చర్చించారు.

అశోక్‌గజపతిరాజుకు గ్రామీణ వైద్యుల అభినందనలు

గోవా గవర్నర్‌గా నియమితులైన అశోక్‌గజపతిరాజును గురువారం ఉత్తరాంధ్ర గ్రామీణ వైద్యుల సంఘం జోనల్ నాయకులు కలిసి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో అధ్యక్షులు ఎం. తిరుపతిరావు, ప్రధాన కార్యదర్శి గెద్ద చిరంజీవి, జిల్లా అధ్యక్షులు కోట్ల పైడిరాజు, ఉపాధ్యక్షులు మక్కువ రమణ, మహిళా అధ్యక్షురాలు భవాని, ఆదినారాయణ, టి.సీతారాం తదితరులు పాల్గొన్నారు.

అవనాపు విక్రమ్ అభినందనలు

విజయనగరం టౌన్ : కేంద్ర మాజీ మంత్రి పూసపాటి అశోక్ గజపతిరాజుని జనసేన నాయకులు అవనాపు విక్రమ్ కలిసి అభినందనలు తెలిపారు. దుస్సాలువా కప్పి సత్కరించారు. బహుమతిగా పుస్తకాలు అందజేశారు. ఆయన వెంట అర్బన్ బ్యాంక్ మాజీ అధ్యక్షులు కాళ్ల గౌరీ శంకర్, కాళ్ళ రూప, కాళ్ళ గౌతమ్, నాయకులు సంపత్ రాజు, ల లోకేష్, షేక్ మారేష్, తదితరులు ఉన్నారు.

నేటి నుంచి గడప గడపకూ వైసిపి

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం అమలు చేయటంలో పూర్తిగా విఫలమైనందున శుక్రవారం నుంచి బాబుష్యూరిటీ..మోసం గ్యారంటీ పేరున గడప గడపకూ కార్యక్రమం చేపడుతున్నామని వైసిపి నాయకులు తెలిపారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో నగర అధ్యక్షులు ఆశపు వేణు, ఫ్లోర్ లీడర్ ఎస్.వి.వి రాజేష్ మాట్లాడారు. 18న పూల్‌బాగ్ కాలనీ, 19న కొత్తపేట, 20న ధర్మపురి, 21న బంగారమ్మగుడి, 22న డక్కినవీధి ప్రాంతంలో వార్డు పర్యటనలు చేస్తామని తెలిపారు. సమావేశంలో సంగం రెడ్డి బంగారు నాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి, ఈశ్వర్ కౌశిక్, కార్పొరేటర్లు పట్నాన పైడ్రాజు బండారు ఆనంద్, ఈసరపు రామకృష్ణ, నాయకులు రెడ్డి గురుమూర్తి, అవనాపు లక్ష్మణరావు, రామేశ్వరం రామారావు, పైల భవాని యాదవ్, మరియు వైఎస్ఆర్సిపి యువజన విభాగ నాయకులు చెల్లూరు భార్గవ్, పొన్నాడ మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి - లక్కవరపుకోట

పారిశుధ్య కార్మికులు సమస్యలు పరిష్కరించాలని వ్యవసాయ సంఘం జిల్లా కార్యదర్శి గాడి అప్పారావు డిమాండ్ చేశారు. గురువారం ఎంపిడిఒ కార్యాలయం వద్ద కార్మికులు ఆయన ఆధ్వర్యంలో సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులకు నెలలు తరబడి జీతభత్యాలు లేకపోతే ఎలా పని చేస్తారని ప్రశ్నించారు. ప్రజల ఆరోగ్యం కోసం గ్రామ పరిరక్షణ కోసం పరిసరాల శుభ్రత కోసం తమ ప్రాణాలు ఫలంగా పెట్టి పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులు పట్ల కూటమి ప్రభుత్వానికి ఎందుకు ఇంత నిర్లక్ష్యమని అన్నారు. పనికి తగ్గ వేతనం ఇవ్వాలని కోర్టు తీర్పులిచ్చినా అమలు చేయడం లేదన్నారు. గత ప్రభుత్వం కూడా పారిశుధ్య కార్మికులను వదిలేసారని అదే తప్పు ప్రస్తుతం అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం కూడా చేసోందని చెప్పారు. పనికి తగ్గ వేతనం ఇచ్చేంత వరకూ ఈ సమ్మె విరమించేదే లేదని స్పష్టం చేశారు. పారిశుధ్య కార్మికులకు కనీస వేతనం రూ. 26వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

46 కిలోల గంజాయి స్వాధీనం

ఏడుగురు అరెస్టు

ప్రజాశక్తి-కంటోన్మెంట్

ఆటోలో తరలిస్తున్న 46 కిలోల గంజాయిని వన్‌టౌన్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఏడుగురిని అరెస్టు చేశారు. ఈ మేరకు జిల్లా పోలీసు కార్యాలయంలో గురువారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో వివరాలను ఎస్‌పి వెల్లడించారు. ఎస్‌పి కథనం ప్రకారం... నగరంలోని ట్యాంకుబండ్ రోడ్డులో ఒక ఆటోలో గంజాయి తరలిస్తున్నట్లు వన్‌టౌన్ పోలీసులకు సమాచారం అందింది. వెంటనే ఆటోను తనిఖీ చేయగా అందులో 46 కిలోల గంజాయి ప్యాకెట్లు ఉన్నట్లు గుర్తించారు. గంజాయిని తరలిస్తున్న అల్లూరి సీతారామరాజు జిల్లాకు చెందిన చందక శ్రీను, చొంపి దివాకర్, చొంపి కళ్యాణ్, తంగుళ కిరణ్‌కుమార్, చొంపి సన్యాసిరావు, కాకినాడ జిల్లాకు చెందిన పిల్లా శివ, పిల్లా కమలాకర్‌ను అదుపులోకి తీసుకున్నారు. 46 కిలోల గంజాయి, ఆటో, పల్సర్ బైక్, 5 సెల్‌ఫోన్లు, 8 వేలు నగదును సీజ్ చేశారు. గంజాయిని హైదరాబాద్ తరలించేందుకు ఇక్కడికి తీసుకొచ్చినట్లు విచారణలో తేలింది. పరారైన ఎఎస్ఆర్ జిల్లా పెదబయలుకు చెందిన రాంబాబును అరెస్టు చేసేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారపు. కేసులో క్రియాశీలకంగా పని చేసిన డిఎస్‌పి ఎం.శ్రీనివాసరావు, వన్‌టౌన్ సిఐ ఆర్.వి.ఆర్.కె చౌదరి, ఎస్ఐలు బి.సురేంద్రనాయుడు, డి.రామ్‌గణేష్, పోలీసు సిబ్బందిని ఎస్‌పి అభినందించారు.

గాయపడిన జెసిబి ఆపరేటర్ మృతి

ప్రజాశక్తి-బొబ్బిలి

స్థానిక గ్రోత్ సెంటర్లో లారీ ఢీకొని తీవ్రంగా గాయపడిన జెసిబి ఆపరేటర్ వంగపండు సత్యనారాయణ(38) మృతి చెందాడు. పట్టణ సిఐ కె.సతీష్ కుమార్ కథనం ప్రకారం... బెర్రీ కంపెనీలో పని చేస్తున్న సత్యనారాయణ నైట్ డ్యూటీకి బుధవారం రాత్రి వెళ్తుండగా వెనుక నుంచి లారీ ఢీకొంది. దీంతో కుడి కాలు నుజ్జునుజ్జు అయింది. గాయపడిన సత్యనారాయణను ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్పించి ప్రథమ చికిత్స అందించారు. మెరుగైన వైద్యం కోసం విజయనగరం తరలిస్తుండగా పరిస్థితి విషమించి మార్గం మధ్యలో మరణించాడు. సత్యనారాయణ భార్య రెండేళ్ల క్రితం మరణించింది. ఆయనకు తొమ్మిదేళ్ల కుమార్తె ఓషిని ఉంది. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు.

ఓట్లు వేసిన ప్రజలను మోసం చేశారు

ప్రజాశక్తి- డెంకాడ

ఓట్లేసి గెలిపించిన ప్రజలను కూటమి ప్రభుత్వం మోసం చేసిందని వైసిపి మాజీ ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు అన్నారు. బాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమాన్ని గురువారం మండలంలోని చింతలవలస, బొడ్డవలస, జొన్నాడ, ఆకులపేట, మోదవలస, బంగార్రాజుపేట, కొండరాజుపేట గ్రామాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు కూటమి నేతలు చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ఇచ్చిన హామీలు నమ్మి ఓట్లేసిన ప్రజలు కూటమి అధికారంలోనికి వచ్చిన తర్వాత హామీలు అమలు చేయకపోవడంతో మోసపోయామని బాధపడుతున్నారన్నారు. అలాంటి ప్రజల పక్షాన వైసిపి నిలుస్తుందన్నారు. ఎమ్మెల్యే లోకం నాగ మాధవి వంద రోజులు వంద కంపెనీలు తీసుకొస్తానని చెప్పి 13 నెలల కావస్తున్నా ఒక్క కంపెనీ కూడా తీసుకురాలేదు సరి కదా ఒక ఉద్యోగం కూడా ఇవ్వలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి డెంకాడ మండల అధ్యక్షుడు పిన్నింటి తమ్మునాయుడు,నెల్లిమర్ల జెడ్‌పిటిసి గదల సన్యాసినాయుడు, నాయుకులు కరుమజ్జి త్రినాధరావు, పతివాడ కృష్ణవేణి, లంక లక్ష్మణరావు, రేగాని శ్రీనివాసరావు, ఆయా గ్రామ సర్పంచులు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

సొసైటీ అభివృద్ధికి కృషి : పిఎసిఎస్ చైర్మన్

ప్రజాశక్తి-మెంటాడ

సొసైటీ అభివృద్ధికి కృషి చేస్తానని మెంటాడ పిఎసిఎస్ కోర్ కమిటీ చైర్మన్ గొర్లె ముసలినాయుడు తెలిపారు. గురువారం స్థానిక పిఎసిఎస్ కార్యాలయంలో చైర్మన్‌గా ముసలినాయుడు, డైరెక్టర్లుగా రెడ్డి ఆదినారాయణ, మణిపూరి రామచంద్రుడు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా చైర్మన్ ముసలినాయుడు మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా రుణాలు మంజూరు చేస్తూ పిఎసిఎస్‌ను అభివృద్ధి పథంలో నడిపిస్తానన్నారు. రైతులకు సకాలంలో ఎరువులు అందించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నేతలు గెద్ద అన్నవరం, రాయిపల్లి గౌరీశంకర్, రవిశంకర్, రెడ్డి సత్యనారాయణ, రాజగోపాల్, పిఎసిఎస్ సిఇఒ వెంపడాపు ప్రసాదరావు పాల్గొన్నారు.

సర్వజన ఆస్పత్రిలో ఎస్‌టి సెల్ ఏర్పాటు

ప్రజాశక్తి - కంటోన్మెంట్

జిల్లాకేంద్రంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో గిరిజనుల వైద్యం కోసం ఎస్‌టి సెల్ ఏర్పాటు చేసినట్లు డాక్టర్ ఎ.మల్లికార్జునరావు తెలిపారు. గురువారం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ఎస్‌టి సెల్ కౌంటర్ వద్ద గిరిజన ప్రాంతాల్లో రోగులకు తగుచూచన లు చేశారు. రోగులను ముందుగా పరిశీలించి సంబంధిత విభాగాలకు పంపిస్తున్నామని తెలిపారు. తద్వారా గిరిజనులకు మెరుగైన వైద్య సేవలు సకాలంలో అందుతాయన్నారు. కార్యక్రమంలో సిబ్బంది కె.హైమావతి, పివిఎల్ ఎస్ దేవి, జి.గంగలక్ష్మి ,అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

సబ్ కంట్రోల్ రూమ్‌ను ప్రారంభిస్తున్న ఎస్‌పి

ట్రాఫిక్ నియంత్రణకు సబ్ కంట్రోల్ రూమ్

ప్రజాశక్తి-కంటోన్మెంట్

నగరంలోని ఆర్‌టిసి కాంప్లెక్స్ వద్ద ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు, వాహనాల రాకపోకలను పర్యవేక్షించేందుకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ట్రాఫిక్ సబ్ కంట్రోల్ రూమ్‌ను గురువారం ఎస్‌పి వకుల్ జిందాల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇటీవల కాలంలో ఆర్‌టిసి కాంప్లెక్స్ ప్రాంతంలో పెరిగిన ట్రాఫిక్‌ను అధిగమించడానికి ట్రాఫిక్ సబ్ కంట్రోల్ ఏర్పాటు చేయాలని సంకల్పించామన్నారు. ఇక్కడ ఎస్ఐ, ఎఎస్ఐ, ఇద్దరు హెచ్‌సిలు, ముగ్గురు కానిస్టేబుళ్లు ఉంటారని, వీరు ట్రాఫిక్ రద్దీకి అనుగుణంగా విధులు నిర్వహిస్తారని తెలిపారు. కాంప్లెక్స్ ప్రాంతంలో మరిన్ని సిసి కెమెరాలు ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టాలని పోలీసు అధికారులను ఆదేశించారు. డిఎస్‌పి ఎం.శ్రీనివానరావు, ట్రాఫిక్ సిఐ సూరి నాయుడు, టూ టౌన్ సిఐ టి.శ్రీనివాసరావు, రూరల్ సిఐ బి.లక్ష్మణరావు, ట్రాఫిక్ ఎస్ఐలు భాస్కరరావు, శంబంగి రవి, నూకరాజు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

రోడ్డు ప్రమాదంలో విశ్రాంత ఉద్యోగి మృతి

ప్రజాశక్తి - కంటోన్మెంట్

కలెక్టర్ బంగ్లా సమీపంలో గురువారం రాత్రి లారీ, బైకు, ఢీకొన్న ప్రమాదంలో డిఇఒ కార్యాలయంలో సూపరింటెండెంట్‌గా పనిచేసి రిటైర్డు అయిన నడిపిల్లి బంగారు నాయుడు (63) మృతి చెందారు. ఎస్. కోట వైపు నుంచి పట్టణంలోకి వస్తున్న లారీ ముందు వెళ్తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీకొనడంతో బంగారు నాయుడు అక్కడికక్కడే మృతి చెందారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం జిల్లా కేంద్ర ఆస్పత్రికి తరలించారు. వన్ టౌన్ సిఐ ఆర్‌విఆర్‌కె చౌదరి కేసు దర్యాప్తు చేస్తున్నారు

వేధింపులకు పాల్పడిన నిందితుడికి ఏడాది జైలు

ప్రజాశక్తి- కంటోన్మెంట్

విజయనగరం మహిళా పోలీసు స్టేషనులో 2023లో ఒక మహిళపై వేధింపులకు పాల్పడిన కేసులో నిందితుడికి ఏడాది సాధారణ జైలు, వెయ్యి రూపాయలు జరిమానా విధిస్తూ విజయనగరం మహిళా కోర్టు కమ్ 5వ ఎడిజె కోర్టు న్యాయమూర్తి ఎన్.పద్మావతి తీర్పు వెల్లడించినట్లుగా డిఎస్‌పి ఆర్.గోవిందరావు గురువారం తెలిపారు. తిరుపతి జిల్లాకు చెందిన నిందితుడు ముప్పాల అశ్విన్‌రెడ్డి నెల్లిమర్ల మిమ్స్ కళాశాలలో చదువుతున్న సమయంలో అదే కళాశాలలో చదువుతున్న ఒక యువతితో పరిచయం ఏర్పరుచుకొని వివిధ సందర్భాల్లో ఆమె వద్ద నుండి రూ. 3లక్షల రూపాయలు తీసుకున్నట్లు, ప్రేమిస్తున్నానని వెంటపడి వేధించి, గొడవ పడినట్లు మహిళా పోలీసు స్టేషనులో బాధితురాలు ఫిర్యాదు చేసిందిన కేసు దర్యాప్తులో నేరం రుజువు కావడంతో శిక్ష పడినట్లు డిఎస్‌పి తెలిపారు.

యూనిట్ అధ్యక్షుడిగా రాజ్‌కుమార్

ప్రజాశక్తి- డెంకాడ

ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ మినిస్టీరియల్ అసోసియేషన్ భోగాపురం యూనిట్ అధ్యక్షుడిగా డెంకాడ మండల పరిషత్ సీనియర్ సహాయకులు కె.రాజ్‌కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం రాత్రి స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎపి పంచాయతీరాజ్ మినిస్టీరియల్ అసోసియేషన్ భోగాపురం యూనిట్ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. ఉపాధ్యక్షుడిగా బి లక్ష్మణ్ కుమార్, జనరల్ సెక్రెటరీగా వైఎస్ఆర్ నాయుడు, జాయింట్ సెక్రెటరీగా ఈ శ్రీదేవి, ట్రెజరీగా జి.ప్రశాంతి కుమార్, జిల్లా కౌన్సిలర్-1 డివి గోవిందరావు, కౌన్సిలర్ -2గా కె.చిన్నారావు ఏకగ్రీవంగా ఎన్నికైన వారిలో ఉన్నారు. ఎన్నికల అధికారిగా బి.శ్రీనివాసరావు పరిశీలకులుగా పీఎం రవికుమార్ వ్యవహరించారు.

పేదలకు సంజీవని సిఎం రిలీఫ్ ఫండ్



సిఎం సహాయనిధి చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే బేబినాయన

ప్రజాశక్తి-బొబ్బిలి

పేదలకు సంజీవని వంటిది సిఎం రిలీఫ్ ఫండ్ అని ఎమ్మెల్యే బేబినాయన అన్నారు. కోటలో గురువారం ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. బొబ్బిలి మున్సిపాలిటీలోని ఇందిరమ్మ కాలనీకి చెందిన జి.జ్యోతికి రూ.98,751, పక్కికు చెందిన కె.రాముకు రూ.1,13,505, కమ్మవలసకు చెందిన బి.చినసూర్యనారాయణకు రూ.75,804 మంజూరు కావడంతో చెక్కులను అందించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

పేదల ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం

నెల్లిమర్ల : పేదల ఆరోగ్యమే లక్ష్యంగా టిడిపి ప్రభుత్వం పనిచేస్తుందని టిడిపి మండల అధ్యక్షులు కడగల ఆనంద్ కుమార్ అన్నారు. గురువారం ఆయన అనారోగ్యంతో బాధ పడుతున్న వారికి సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేశారు. నగర పంచాయతీ పరిధిలో 15వ వార్డుకు చెందిన ధర్మాన అప్పారావుకు రూ.1.52లక్షల చెక్కును అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా టిడిపి కార్యదర్శి లెంక అప్పలనాయుడు, 15 వార్డు కౌన్సిలర్ కళ్యాణం సత్యనారాయణ, నెల్లిమర్ల తెలుగుయువత అధ్యక్షులు బైరెడ్డి కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

EP NOTICE
IN THE HONOURABLE COURT OF THE 1st ADDITIONAL JUNIOR CIIVL JUDGE AT VIZIANAGARAM
EP NO: 108/23 IN OS NO: 186/19

BETWEEN:
DINTKURTHI KALYAN CHAKRAVARTHI ....DHR/PLAINTIFF
AND
MATCHA SIVA PRASAD ....JDR/DEFENDANT
TO
MATCHA SIVA PRASAD, S/O VISWANATHAM, RESIDING AT PLOT NO: 54, SWAMY EVENUE, NEAR CHAITANYA SCHOOL OF VIZIANAGARAM TOWN AND DISTRICT

NOTICE

PLEASE TAKE NOTICE THAT THE ABOVE EXECUTION PETETION STANDS POSTED TO **04-08-2025** FOR THE NOTICE TO THE JDR/DEFENDANT SO YOU SHOULD APPEAR IN PERSON OR THROUGH AN ADVOCATE AT **10:30 AM** ON THE ABOVE SAID DATE IN THE ABOVE COURT.

IF YOU FAIL TO APPEAR ON THE SAID DATE THE ABOVE EP WILL BE DECIDED EX-PARTY.

A.N.V.ANJANI KUMAR
ADVOCATE
VIZIANAGARAM.
9440123159

IN THE HONOURABLE COURT OF THE V ADDITIONAL DISTRICT JUDGE AT VIZIANAGARAM
I.A.76/2025 : O.S.16/2022

Between
Narikenapalli Srikanth Chitambara Swamy ......Petitioner/Plaintiff
AND:
1) Narikenabilli Srirama Murty (Died)
2) Narikenabilli Chitambara Swamy @ Shankar And Others ....Respondents/Defendants
To,
R-7) Smt Kattamuri Rajeswari, W/o Sanyasi Setty, aged about 68 years, House-Wife, Door No. 14-6-4/A, Kamma Veedhi, VIZIANAGARAM.

Whereas the above named Plaintiff has instituted the above I.A. 76/2025 in O.S. 16/2022 against you to add you as 7th defendant being the Legal Heir of the deceased 1st defendant Narikenabilli Sri Rama Murthy in the above suit. Therefore you are hereby summoned to appear in this Court in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the I.A. 76/2025 who shall be able to answer all such questions on the **25th Day of JULY, 2025, at 10-30 A.M.** to answer the claim.

By Order of the Honourable Court

Vizianagaram
Dt.17-07-2025

I. RAMESH
ADVOCATE
K.L.PURAM
VIZIANAGARAM

IN THE HONOURABLE COURT OF THE MOTOR ACCIDENT CLAIMS TRIUNAL CUM SADDITIONAL DISTRICT & SESSIONS JUDGE AT VIZIANAGARAM
M.O.P.No.17/2025

Between:-
Sheik Gowsh@ Suraj ....Petitioner.
And:-
Sri. Gemel Ramesh and 2 others. ....Respondents.

NOTICE TO THE 2nd RESPONDENT

R2. Devarapally Chanti, S/o Sanyasappadu, Owner of Bolero Van bearing no:AP 39 TX 9083, residing at D.No.1-13/2-12, Boggula Debba, Vizianagaram.

Please take notice that the above matter stands posted to 07.08.2025 for the appearance of the 2nd respondent before the Honourable Court of the Motor Accident Claims Tribunal cum Additional District & Sessions Judge at Vizianagaram by 10.30 a.m. If you fail to appear before the said Honourable court by **10.30 a.m., on 07.08.2025** in person or through an advocate, the above matter will be decided in your absence and ex parte.

CH Damodar Rama Mohana Rao(Damu)
Advocate, Vizianagaram,
Cell No: 2393328926

IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL JUNOR CIVIL JUDGE -AT- VIZIANAGARAM
O.S.480/2023 IA 468/23

Between:
Sri Gundu Raghu Babu ....Plaintiff
And:
Sri Gundu Suresh Babu Formerly Managing Partner of M/s. Sri Srinivasa Developers & Builders and others... .....Defendants

NOTICE

Address of the 3rd Defendant
Smt.Somireddy Mohini, W/o.Shambamgi Srinivas Hindu, aged now 44 years, Door No.MIG 3-72-1, R/o.Contonment, KAP Vuda Colony, Vizianagaram - 535 003.

Please take notice that the above plaintff filed the above suit for declaration of the document bearing No.590/2019, dt.7.2.2019 executed by 2nd defendant in your favour and the same is posted to and also filed an I.A. for grant of injunction and the suit and I.A.No.468/2023 posted to 31.07.2025 for your appearance before the above Honourable Court, either personally or through an advocate duly authorized by you, if you fails to appear on **31.7.2025 at 10.30 AM** before the above Honourable Court the matter will be decided in your absence as per the records available on record.

K.B.PARAMESWARA RAO
Advocate for the plaintiff
Vizianagaram, Cell:9440738336